# 17. రుచుల గేయం

Y5H2TB



చిమడకే చిమడకే ఓ చింతకాయ
నీవెంత చిమడినా నీ పులుపు పోదు



కరగకే కరగకే ఓ ఉప్పు గల్లు
నీవెంత కరిగినా నీ ఉప్పు పోదు



వేగకే వేగకే ఓ కాకరకాయ
నీవెంత వేగినా నీ చేదు పోదు



ఉడకకే ఉడకకే ఓ మిరపకాయ
నీ వెంత ఉడికినా నీ ఘాటు పోదు.






నమలనే నమలనే ఓ వక్క పలుకా
నే నెంత నమిలినా నీ వగరు పోదు



మరగనీ మరగనీ నే బెల్లం ముక్కను
నే నెంత మరిగినా నా తీపి నాదే.

**జతపరచండి :**

వగరు

చేదు



తీపి

ఉప్పన

కారం

పులుపు



- **ఉగాది పచ్చడి ఎలా చేస్తారు? అందులో ఏమేమి రుచులు ఉంటాయి? అలా ఎందుకు చేస్తారు? మీ పెద్దలను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.**

**నామవాచకము, సర్వనామము:**

గౌరి, ముంబాయి, పుస్తకం
అతడు, ఆమె, అవి, మనము

ఉపా : నల్లబల్లపై మొదటి వరుసలోని పదాలను చదవండి. అవి దేన్ని తెలియచేస్తున్నాయో చెప్పండి.

విద్యా : గౌరి, ముంబాయి, పుస్తకం ఇవి పేర్లను తెలియ చేస్తున్నవి.

ఉపా : పేర్లను తెలియచేయు పదాలను 'నామవాచకములు' అందురు. ఇప్పుడు రెండవ వరుసలోని పదాలను చదవండి, గమనించండి

విద్య : అతడు, ఆమె, అవి, మనము.

ఉపా : ఇవి నామవాచకమునకు బదులుగా వాడబడ్డాయి. ఇట్టి వాటిని అనగా నామవాచకములకు బదులుగా వాడబడే పదాలను 'సర్వనామములు' అంటారు.

- **కింది వాక్యాలలో నామవాచకాలు, సర్వనామాలు గుర్తించండి.**

1. మేమంతా చంద్రపూరు వెళ్ళాము.
2. లక్ష్మి తమ్ముని పేరు భరత్.
3. నేను ఏనుగును చూచాను.
4. నిన్న బీరువా కొన్నాము.
5. గాంధీ తాత మన జాతి పిత.

